అనుదినం జనపక్షం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
1
గురువారం 02 మార్చి 2023

సీసీ కెమెరా, మానిటర్ వితరణ


ప్రిన్సిపాల్‌కు సన్మానం

నవతెలంగాణ-జుక్కల్

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు మండలంలోని ప్రయువేట్ కళాశాల యాజమాన్యం సిసి కెమెరా, కంప్యూటర్ మానిటర్‌ను విరాళంగా జుక్కల్ సర్పంచ్ రాములు చేతులమీదుగా అందజేసినట్టు కళాశాల ప్రిన్సిపాల్ అరవింద్ తెలిపారు. బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ప్రయివేటు కళాశాల ప్రిన్సిపాల్‌ను సన్మానించారు. కార్యక్రరమంలో కోఆప్షన్ సభ్యులు కాశీనాథ్ అప్పా, ప్రయివేట్ కళాశాల ప్రిన్సిపాల్ దామోదర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రెడ్డి సంఘం కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని మోటాట్ పల్లి గ్రామ రెడ్డి సంఘ నూతన కార్యవర్గాన్ని బుధవారం మండల రెడ్డి సంఘ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ రెడ్డి సంఘ అధ్యక్షునిగా వినయ్ కుమార్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శిగా భూమ్ రెడ్డి, కోశాధికారిగా చంద్రరెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. సంఘం సభ్యుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించి బలోపేతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెడ్డి సంఘ సభ్యులు పాల్గొన్నారు.

బాన్సువాడ అభివృద్ధికి రూ.50 కోట్లు

- నిజాంసాగర్ ఇక ఎండదు.. ఆయకట్టు ఎప్పటికీ సస్యశ్యామలం
- సమస్యలు తెలిసిన నాయకుడు పోచారం.. ఎమ్మెల్యేగా ఉండటం ఇక్కడి వారి అదృష్టం
- కృతజ్ఞత సభలో సీఎం కేసీఆర్
- తిమ్మాపూర్‌లోని తెలంగాణ తిరుమలలో వెంకటేశ్వర స్వామి

కల్యాణోత్సవానికి సీఎం దంపతుల హాజరు

నవతెలంగాణ-నసురుల్లాబాద్


కృతజ్ఞత సభలో మాట్లాడుతున్న సీఎం కేసీఆర్.. వేదికపై స్పీకర్ పోచారం, మంత్రి వేముల తదితరులు


సీఎం కేసీఆర్, స్పీకర్ పోచారం మాటామంతి

ప్రజల రైతుల సమస్యలను గుర్తించి పరిష్కారం చేసే నాయకుడు పోచారం శ్రీనివాస్ రెడ్డి బాన్సువాడ నియోజకవర్గకు ఎమ్మెల్యేగా ఉండడం ఇక్కడ ప్రజల అదృష్టం అని సీఎం కేసీఆర్ అన్నారు. బాన్సువాడ నియోజకవర్గ అభివృద్ధికి మరో రూ.50 కోట్లు ప్రకటించిన సీఎం.. మీకు ఎలాంటి పనులు కావాలన్నా పోచారం శ్రీనివాస్‌రెడ్డితో చేయించుకోవాలని నియోజకవర్గ వాసులకు సూచించారు. కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండలం తిమ్మాపూర్‌లోని తెలంగాణ తిరుమల దేవస్థానంలో శ్రీలక్ష్మి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం నిర్వహించిన కల్యాణోత్సవానికి సీఎం కేసీఆర్ దంపతులు పాల్గొన్నారు. భక్తులు సమర్పించిన రెండు కిలోల బంగారంతో చేయించిన కిరీటాన్ని ఆలయ ధర్మకర్త స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డితో కలిసి స్వామివారికి సమర్పించారు. అనంతరం నిర్వహించిన కృతజ్ఞత సభలో సీఎం మాట్లాడారు. ఆలయ అభివృద్ధి కోసం మరో రూ.7 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. అదే విధంగా బాన్సువాడ నియోజకవర్గ అభివృద్ధికి రూ.50 కోట్ల నిధులు ఇస్తున్నామని తెలిపారు. బాన్సువాడ ఇంకా అభివృద్ధి చెందాల్సి ఉందన్నారు. ఈ నిధులు దుర్వినియోగం చెందకుండా పనులు చేయించుకోవాలని స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. మిగతా నియోజకవర్గం ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు నిరాశ చెందకుండా వారికి కూడా నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.

ఇప్పటికే సాగునీటి కోసం డబుల్ బెడ్ రూమ్‌ల నిర్మాణం కోసం అధిక ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధి చేశారన్నారు. సాగునీటిపై మాట్లాడుతూ పోచారం కృషిని సీఎం కొనియాడారు. గతంలో నీటి కోసం పోచారం ధర్నా చేపట్టిన విషయం గుర్తుచేశారు. కాళేశ్వరం పనుల్లో భాగంగా గోదావరి నీటిని నిజాంసాగర్‌కు మళ్లించామని, ఇక నిజాంసాగర్ ప్రాజెక్టు నీరు లేక ఎండిపోయే అవకాశమే లేదని అన్నారు. ఆయకట్టు పూర్తిగా పంటలతో సస్యశ్యామలం అయినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, ఎంపీ బీబీ పాటిల్, రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, జడ్పీ చైర్మన్ విఠల్‌రావు, శోభ, ఎమ్మెల్యేలు హన్మంత్ షిండే, జాజాల సురేందర్, బిగాల గణేష్ గుప్తా, బిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, అధికారులు, ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు హాజరయ్యారు.




రెండు కిలోల బంగారంతో చేయించిన కిరీటాన్ని స్వామివారికి సమర్పిస్తున్న కేసీఆర్, స్పీకర్.. సభలో బమాట్లాడుతున్న పోచారం

సభకు హాజరైన కార్యకర్తలు, నాయకులు ,ప్రజలు



గేట్లు ఎత్తి దిగువకు నీటి విడుదల.. హాజరైన అధికారులు

బాబ్లీ ప్రాజెక్టు గేట్లు ఎత్తి.. మూసివేత

- సుంప్రీ తీర్పు ప్రకారం.. తాగునీటి అవసరాలకు దిగువకు 0.6 టీఎంసీల నీటి విడుదల

నవతెలంగాణ-మెండోరా

మహారాష్ట్రలోని బాబ్లీ ప్రాజెక్టు గేట్లు ఎత్తి ఉత్తర తెలంగాణ వరప్రదాయని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు లోకి నీటి విడుదల చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం ప్రతి సంవత్సరం మార్చి 1వ తేదీన తాగునీటి కోసం బాబ్లీ ప్రాజెక్టు నుండి శ్రీరాంసాగర్ ప్రాజెక్టు లోకి 0.6 టీఎంసీల నీరు విడుదల చేయవలసి ఉండగా

ప్రాజెక్టు లో 1.07 టీఎంసీ ల నీరు ఉండగా సోమవారం ఉదయం మహారాష్ట్ర , సిడబ్ల్యుసి , ఎస్సారెస్పీ అధికారుల సమక్షంలో బాబ్లీ ప్రాజెక్టు ఐదు గేట్లు గెత్తి 0.6 టీఎంసీ ల నీరు గోదావరి నది గుండా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు లోకి నీటిని విడుదల చేసినట్టు తెలిపారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం బాబ్లీ ప్రాజెక్టు నుండి 0.6 టీఎంసీల నీరు విడుదల అయిన అనంతరం సాయంత్రం బాబ్లీ గేట్లు మూసివేసి నీటి విడుదలను నిలిపివేసినట్లుగా అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సారెస్పీ ఈఈ చక్రపాణి, ఏఈఈ మామిడి, వంశి, సిడబ్ల్యుసి ఈఈ శ్రీనివాస్‌రావు, నాందేడ్ ఈఈ చౌగాలే తదితరులు పాల్గొన్నారు.

డబ్బులు ఎత్తుకెళ్లిన దుండగులు

- బ్యాంక్ నుంచి డ్రా చేసుకుని వెళ్తున్న మహిళ నుంచి అపహరణ

నవతెలంగాణ-భీంగల్

పట్టణ కేంద్రంలోని ఎస్‌బీఐ బ్యాంకు పరిసర ప్రాంతంలో మహిళ చేతి నుంచి గుర్తుతెలియని వ్యక్తి డబ్బులు లాక్కెళ్లిన ఘటన బుధవారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. ఈ ఘటనపై ఎస్సై రాజ్ భారత్ రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన పుష్ప భీంగల్‌లోని ఎస్బిఐ బ్యాంకులో 45 వేల రూపాయలను డ్రా చేసి ప్లాస్టిక్ కవర్లో పెట్టుకొని బస్టాండ్ వైపు నడుచుకుంటూ వస్తుండగా వెనుక నుంచి బైక్‌పై వచ్చిన గుర్తుతెలియని వ్యక్తి డబ్బులు లాక్కొని పారిపోయాడు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్టు పోలీసులు తెలిపారు.

లోన్‌లు చెల్లించనందుకు ట్రాక్టర్‌లు జప్తు

- ఎల్‌టీలోన్ రికవరికి ప్రత్యేక బృందం పర్యటన


రైతు ట్రాక్టర్‌ను జప్తు చేస్తున్న అధికారులు

నవతెలంగాణ-మద్నూర్

మద్నూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ద్వారా ఎల్టీ లోన్(దీర్ఘకాలిక రుణాలు) పొందిన వారి నుంచి రికవరీ కోసం జిల్లా అధికారులు ప్రత్యేక బృందంగా ఏర్పడి బుధవారం పలు గ్రామాల్లో పర్యటించారు. మద్నూర్ మండలంలోని రూసేగావ్, సుల్తాన్‌పేట్, గ్రామాలతో పాటు మరికొన్ని గ్రామాలు పర్యటించి లోన్ రికవరీ కింద ట్రాక్టర్‌లను జప్తు చేసినట్టు మద్నూర్ సింగల్ విండో కార్యదర్శి జే బాబురావు విలేకరులకు తెలిపారు. ఎల్‌టీలోన్ తీసుకున్న వారు వెంటనే రుణాలు చెల్లించాలని లేనియెడల జిల్లా అధికారుల బృందం రుణాల కింద వాహనాలు జప్తు చేయడం జరుగుతుందని వెంటనే చెల్లించుకుని బ్యాంక్ అధికారులకు సహకరించాలని ఆయన కోరారు.

బోరు మోటర్ ప్రారంభం


బోర్ మోటార్‌ను ప్రారంభిస్తున్న ఎంపీపీ

నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట్ మండల కేంద్రంలో సబ్ రిజిస్ట్రార్, తహసీల్దార్ కార్యాలయం వద్ద బుధవారం బోర్ మోటారు ఏర్పాటు చేసి ఎంపీపీ గరీబున్నీస నహీం చేతుల మీదుగా ప్రారంభించినట్టు తహసీల్దార్ చంద్ర రాజేశ్వర్ తెలిపారు. ఎమ్మార్వో కార్యాలయం వద్ద తాగునీటి సమస్య రాష్ట్ర హైకోర్టు సీనియర్ న్యాయవాది రాష్ట్ర భారీ నీటి పారుదల జలమండలి సభ్యులు లింగంపేట్ గ్రామ నివాసి మమ్మద్ మోహిన్ అహ్మద్ ఖాద్రి దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన ఆయన.. లక్ష రూపాయలు విరాళంగా అందజేసినట్టు తెలిపారు. గతంలో కార్యాలయంలో ప్రింటర్ లేకపోవడంతో రైతులకు ఇబ్బంది అవుతుందని రిజిస్ట్రేషన్ చేసుకునే వారికి ఇబ్బందుల అవుతున్నాయని ఆయన దృష్టికి తీసుకురావడంతో 50 వేల రూపాయల విలువచేసే ప్రింటర్ను అందించినట్టు గుర్తుచేశారు. విరాళం అందించి బోర్ మోటార్ వేసినందుకు సిబ్బందితోపాటు మండల ప్రజలు రైతులు రాష్ట్ర హైకోర్టు న్యాయవాదికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో మల్లికార్జున్ రెడ్డి, రెడ్ క్రాస్ డివిజన్ అధ్యక్షులు రవి గౌడ్ రెవెన్యూ సిబ్బంది వీఆర్‌ఏలు తదితరులు పాల్గొన్నారు.

పలువురి ముందస్తు అరెస్టు

- సీఎం పర్యటన నేపథ్యంలో పోలీసుల చర్యలు
- ఖండించిన నాయకులు

నవతెలంగాణ-మోపాల్/బోధన్/మాక్లూర్/నవీపేట్


నవీపేట్‌లో నాయకులను అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలింపు..


బోధన్‌లో ఎన్ఎస్ఎఫ్ నాయకుల అరెస్ట్

కామారెడ్డి జిల్లా బీర్కూర్‌లో సీఎం కేసీఆర్ పర్యటన నేపథ్యంలో పలువురు నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. మోపాల్ మండలంలోని మంచిప్ప గ్రామ సర్పంచ్ ఇందూరు సిద్ధార్థను, తూర్పు రాజేష్ గోల్ల శ్రీనివాస్‌ను ముందస్తుగా అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు.

ఎన్ఎస్ఎఫ్ కార్మిక సంఘాల నాయకుల అరెసు

బోధన్ : భాన్సువాడ నియోజకవర్గంలో ముఖ్య మంత్రి కేసీఆర్ పర్యటన ఉండడంతో బుధవారం బోధన్ నిజాం షుగర్ ఫ్యాక్టరీ కార్మిక సంఘాల నాయకులను అరెస్టు చేసి పోలీసు స్టేషన్ కు తరలించారు. అరెస్టయిన వారిలో నిజాం షుగర్స్ ఫ్యాక్టరీ కార్మిక సంఘాల నాయకులు రవిశంకర్ గౌడ్, రాజారాం, శ్రీనివాస్ మల్లేశం ఉన్నారు. ప్రభుత్వం కార్మికులకు రావలసిన బకాయి వేతనాలు ఇప్పించి ఆదుకోవాలని, మిగిలిన కార్మికులను ఇతర ప్రభుత్వ రంగ సంస్థలలో నియమిం చాలని, ఫ్యాక్టరీని తిరిగి ప్రారంభించాలని కార్మిక నాయకులు డిమాండ్ చేశారు.



మంచిప్పలో..

వీఆర్ఏల అరెస్ట్..

మాక్లూర్ : మండలంలోని వీఆర్ఏలను పోలీసులు బుధవారం ఉదయం అరెస్ట్ చేశారు. కామారెడ్డి జిల్లా బాన్సువాడ, బీర్కూరులో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పర్యటన ఉన్నందున ముందస్తు అరెస్టు చేశారు. అరెస్ట్ అయిన వారిలో విఆర్ఏల సంఘం నిజామాబాద్ డివిజన్ ప్రధాన కార్యదర్శి గున్నం సంతోష్, మండల కోశాధికారి కార్తీక్ ఉన్నారు.

నవీపేట్ : రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కామారెడ్డి జిల్లా పర్యటన సందర్భంగా ప్రతిపక్షాలైన సీపీఐ(ఎం), సీపీఐ ఎంఎల్, ఎంఎస్‌పి, బజరంగ్‌దళ్ నాయకులను ఎస్ఐ రాజారెడ్డి బుధవారం ముందస్తు అరెస్టులు చేశారు. ఈ సందర్భంగా ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజా సంక్షేమం మరచి ప్రతిపక్షాలను అణచివేసే కుట్ర చేస్తున్నారని విమర్శించారు.

ముందస్తు అరెస్టులు

సిరికొండ : ముఖ్యమంత్రి కేసీఆర్ తిమ్మాపూర్ వెంకటేశ్వర స్వామి ఆలయం దర్శనం ఉండటంతో జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా బీజేపీ నాయకులను సిరికొండ పోలీసులు అరెస్ట్ చేశారు. టీఆర్ఎస్ ప్రభుత్వం కుట్రలు, కుతంత్రాలు ఎక్కడ బయట పడతాయో అని భయపడి అరెస్ట్ లు చేయడం సిగ్గుచేటని అన్నారు.అరెస్ట్ చేసిన వారిలో మండల అధ్యక్షుడు రాజేశ్వర్ రెడ్డి, రంజిత్ రెడ్డి, శంకర్, దాసరి లింబాద్రి, మాలావత్ గోవింద్ ఉన్నారు.

జిల్లా ఆస్పత్రిని బాన్సువాడకు తరలించొద్దు



బీవీఎం ఆధ్వర్యంలో రాస్తారోకో

నవతెలంగాణ-దోమకొండ

కామారెడ్డి జిల్లా ఆస్పత్రిని బాన్సువాడకు తరలించొద్దని, లేకుంటే పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని భారతీయ విద్యార్థి మోర్చా రాష్ట్ర కార్యదర్శి విఠల్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ధర్నా చేపట్టారు. బాన్సువాడ అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది ఉందని, కామారెడ్డి అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండడం సిగ్గుచేటు అని అన్నారు. కొట్లాడి సాధించుకున్న రాష్ట్రంలో నూతన జిల్లా కామారెడ్డిని ఎడ్యుకేషన్ హబ్ గా చేస్తానని గొప్పలు చెప్పిన కేసీఆర్ ఈరోజు విద్యా వైద్య రంగాలలో కామారెడ్డి వెనుకబడిందని అన్నారు. జిల్లా ఆస్పత్రి తరలిస్తే కామారెడ్డి సమీపంలో ఉన్న దోమకొండ మండలానికి తరలించాలని దోమకొండలో ముప్పై పడకల ఆసుపత్రిని వంద పడకల ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఎమ్మెల్యే మంత్రులను అడ్డుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి యశ్వంత్, ఉపాధ్యక్షులు భాను, విద్యార్థులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

అంధత్వ నివారణే ప్రభుత్వ లక్ష్యం


సర్పంచ్‌కు కంటిపరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

నవతెలంగాణ-పిట్లం

అంధత్వ నివారణ ప్రభుత్వ లక్ష్యమని సర్పంచ్ గడిలా మైపాల్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కుర్తి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కంటి సమస్యలతో బాధపడ కూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నారని, కంటి వెలుగులో ఉచిత కంటి పరీక్షలతో పాటు కంటి అద్దాలు , ఐ డ్రాప్స్ , మందులు అందజేస్తున్నారని అన్నారు. ఈ కంటివెలుగు కార్యక్రమాన్ని 18 ఏండ్లు నిండిన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అవసరమున్న వారికి కంటి ఆపరేషన్‌లు సైతం ఉచితంగా చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మిరియాల అశోక్ , బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వెంకటరెడ్డి , డాక్టర్లు నిసర్ , భవాని , ఏఎన్ఎం నేహా , సెక్రటరీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఒత్తిడి, వేధింపులతో విద్యార్థుల ఆత్మహత్యలు

- శ్రీ చైతన్య విద్యాసంస్థను గుర్తింపు రద్దు చేయాలి : ఏఐఎస్ఎఫ్

నవతెలంగాణ-కామారెడ్డిటౌన్



మాట్లాడుతున్న నాయకులు

ఆత్మహత్య లకు నిలయంగా మారిన శ్రీ చైతన్య విద్యాసంస్థ గుర్తింపు రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. బుధవార మిక్కడ విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. రంగారెడ్డి జిల్లా నర్సింగ్‌లోని శ్రీ చైతన్య విద్యాసంస్థల్లో స్వాతిక్ అనే విద్యార్థి యజమానీల వేధింపుల వల్ల ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని విద్యార్థి మృతికి కళాశాల యజమాన్యం బాధ్యత వహించాలని డిమాండ్ చేవారు. టీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్పొరేట్ విద్యాసంస్థలు ఉండబోవని సీఎం కేసీఆర్ చెప్పారని, కార్పొరేట్ విద్యాసంస్థలైన శ్రీ చైతన్య నారాయణ లాంటి విద్యాసంస్థల గుర్తింపును వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. చనిపోయిన విద్యార్థులకు రూ.50 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు పట్టణ నాయకులు శివప్రసాద్, ఎల్ సంపత్, రిత్విక్, అరవింద్, జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

ఉరేసుకొని వృద్ధుడి ఆత్మహత్య


మృతిచెందిన వృద్ధుడు

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఉరేసుకొని వృద్ధుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన 3వ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. ఎస్ఐ శ్రావణ్‌కుమార్ వివరాల ప్రకారం.. దుబ్బకు చెందిన యాదగిరి (76) అనారోగ్యంతో ఇబ్బందులు పడుతుండటంతో పాటు కుటుంబ కలహాలతో కలత చెంది ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టినట్టు పోలీసులు తెలిపారు.

సీసీ రోడ్లు మంజూరు పట్ల ఎమ్మెల్యేకు ధన్యవాదాలు

నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని సుర్బిర్యాల్ గ్రామా ఒడ్డెర కాలనీ చెరువు కట్టకి రోడ్డును ఎమ్మెల్యే జీవన్ రెడ్డి మంజూరు చేయడం పట్ల గ్రామ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు సర్పంచ్ సట్లపల్లి సవిత గణేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. చెరువు కట్టపై సిసి రోడ్డు పనులకు ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ అభ్యంతరం తెలిపితే చెరువు కట్ట ఒక ఫీట్ ఎత్తు పెంచి రెండు వాహనాలు పోయే విధంగా వెడల్పు చేయడంతో ఒడ్డెర కాలనీ వాసులు, భీమన్న గుడి, లక్ష్మీనరసింహస్వామి గుడి, రేణుక ఎల్లమ్మగుడికి వెళ్లే భక్తులు, పొలాలకు వెళ్లే వారు సంతోషం వ్యక్తంచేసి ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు.

నేడు అంతర్జాతీయ సెమినార్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

"ఇంటర్ డిసిప్లినరి ఎడ్యుకేషన్ సిస్టమ్ ఇన్ యుకే అండ్ ఇండియా అపర్చునిటీస్ అండ్ అబ్స్ ట కిల్స్" అనే అంశంపై అంతర్జాతీయ సదస్సు గురువారం యూనివర్సిటీ లోని లా కాలేజ్, సెమినార్ హాలులో నిర్వహిస్తున్నట్లు డాక్టర్ ప్రసన్న రాణీ , ప్రిన్సిపల్, లా కాలేజ్ బుధవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన వక్తగా మిస్టర్ శేషేంద్ర శేశబట్టర్, కౌన్సిలర్ అండ్ పేరెంట్స్ గవర్నర్ ఫర్ స్టేట్ ఫండెడ్ స్కూల్, యు.కే. పాల్గొంటారని , ముఖ్య అతిథిగా వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి. రవీందర్, గౌరవ అతిథులుగా రిజిస్ట్రార్ ప్రొఫెసర్ విద్యవర్ధిని, ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్, డీన్, కన్వీనర్‌గా డాక్టర్ ప్రసన్న రాణి, కో కన్వీనర్లుగా డాక్టర్ స్రవంతి, హెచ్‌వోడీగా డాక్టర్ జే.ఏల్లోస ఛైర్మెన్ బి.వో.యస్ హాజరు అవుతారని పేర్కొన్నారు.

పాఠశాలలను అన్ని హంగులతో తీర్చిదిద్దాలి

- కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు
- మన ఊరు - మన బడి పనులు తనిఖీ
- కంటి వెలుగు శిబిరాల పరిశీలన
- నర్సరీలనూ సందర్శించిన పాలనాధికారి



జక్రాన్‌పల్లి : కంటివెలుగు వివరాలు తెలుసుకుంటున్న జిల్లా పాలనాధికారి



డిచ్‌పల్లి : పాఠశాలలో పనులు పరిశీలిస్తున్న కలెక్టర్

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి/డిచ్‌పల్లి

మన ఊరు - మన బడి కార్యక్రమం కింద ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులను వెచ్చిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలలను అన్ని హంగులతో ఆకట్టుకునేలా తీర్చిదిద్దాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. బుధవారం ఆయన అదనపు కలెక్టర్ చిత్రామిశ్రాతో కలిసి జక్రాన్‌పల్లి మండలంలో విస్తృతంగా పర్యటించారు. మండలంలోని బాల్ నగర్ ప్రాథమికోన్నత పాఠశాలలో మన ఊరు - మన బడి పనులను తనిఖీ చేశారు. పూర్తయిన సివిల్ వర్క్స్ తో పాటు పెయింటింగ్, సంప్, టాయిలెట్లు, కిచెన్ షెడ్లు, ఫ్లోరింగ్ తదితర నిర్మాణాలను పరిశీలించారు. ఇప్పటివరకు వెచ్చించిన నిధులు. మిగిలిఉన్న పనుల వివరాలు తెలుసుకున్నారు. ఈ నెల 15లోపు అన్ని పనులను పూర్తి చేసి బడులను ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయాలని గడువు విధించారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి పరిసరాల్లో ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొనేలా చూడాలన్నారు. ఉపాధి హామీ కింద మంజూరు చేసిన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. ఇప్పటికే పనుల్లో జాప్యం జరిగిందని, తుది దశ పనులను నాణ్యతతో చేపడుతూ సత్వరమే పూర్తి చేసేలా పర్యవేక్షణ జరపాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. పనులు పూర్తయిన వెంటనే ఎఫ్ టీ ఓ లు జెనరేట్ చేస్తూ, కాంట్రాక్టర్లకు సకాలంలో బిల్లులు అందేలా చూడాలన్నారు. జక్రాన్పల్లి మండలం అర్గుల్, తొర్లికొండ గ్రామాల్లో కొనసాగుతున్న కంటి వెలుగు శిబిరాలను కలెక్టర్ సందర్శించారు. శిబిరాలకు ప్రజల నుండి లభిస్తున్న స్పందన గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రిస్క్రిప్షన్ కంటి అద్దాల పంపిణీ సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. క్యాటరాక్ట్ సర్జరీ అవసరం అయిన వారి వివరాలు ప్రత్యేక రిజిస్టర్లో నమోదు చేస్తూ, క్రమ పద్ధతిలో వారికి సమాచారం అందిస్తూ సర్జరీ కోసం జీజీహెచ్‌కు పంపించాలన్నారు. శిబిరాల్లో మెరుగైన సేవలందించాలని, ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించాలని హితవు పలికారు. అంతకుముందు కలెక్టర్ సికింద్రాపూర్, జక్రాంపల్లి తండాలలో నర్సరీలను పరిశీలించారు. ఏయే రకాల మొక్కలు పెంచుతున్నారు, ఎప్పటిలోగా అవి పంపిణీకి సిద్ధమవుతాయనే వివరాలను ఆరా తీశారు. గ్రామాల్లో నివాస గృహాల ప్రాతిపదికన మొక్కలు పెంచేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కలెక్టర్ వెంట డీఆర్‌డీఓ చందర్, డీఎంహెచ్‌ఓ డాక్టర్ సుదర్శనం, వివిధ శాఖల అధికారులు, ఎంపీపీ కుంచాల విమల రాజు, ఎంపీడీవో లక్ష్మణ్, తాసిల్దార్ మల్లేష్, మండల స్థాయి అధికారులు, సర్పంచులు, ఉపసర్పంచులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు. **డిచ్‌పల్లి:** డిచ్ పల్లి మండలం మెంట్రాజ్ పల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మన ఊరు - మన బడి పనులను తనిఖీ చేశారు. ఆయనతోపాటు డీఆర్‌డీఓ చందర్, డీఎంహెచ్‌ఓ డాక్టర్ సుదర్శనం, డిచ్‌పల్లి ఇంచార్జీ ఎంపిఓ నిట్టు కిషన్ రావు, షేక్ అసిఫొద్దిన్ వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధుల ఉన్నారు.

లక్ష రూపాయల విరాళం అందజేత



విరాళం అందజేస్తున్న కరుణాకర్‌రెడ్డి

నవతెలంగాణ-ఎడపల్లి

బోధన్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు (కేకేసి) ఇన్‌ఛార్జి ఆఫ్ తెలంగాణ ప్రదేశ్ కెప్టెన్ కరుణాకర్ రెడ్డి లక్ష రూపాయల విరాళాన్ని బుధవారం అందజేశారు. మండల కేంద్రంలో త్వరలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఏర్పాటుచేయనున్నారు. ఈ సందర్భంగా ఎడపల్లి గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు కందగట్ల రామచందర్, మల్లెపూల శ్రీనివాస్, గంగాధర్, ప్రదీప్ కుమార్‌తో పాటు మరికొంతమంది యువకులు హైదరాబాద్ వెళ్లి ఆయన నివాసంలో కెప్టెన్ కరుణాకర్ రెడ్డిని కలిశారు. ఎడపల్లిలో ఏర్పాటుచేయనున్న ఛత్రపతి శివాజీ విగ్రహానికి సహకారం కావాలని నాయకులు కోరారు. ఆయన సానుకూలంగా స్పందించి లక్ష రూపాయల విరాళాన్ని అందజేశారు.

ఎమ్మెల్యేను సన్మానించిన బినోల గ్రామస్తులు



ఎమ్మెల్యే సన్మానించిన గ్రామస్తులు

నవతెలంగాణ-నవీపేట్

మండలంలోని బినోల గ్రామస్తులు బోధన్ ఎమ్మెల్యే షకీల్ ఆమేర్‌ను బుధవారం బోధన్ లో కలిసి సన్మానించారు. బినోల గ్రామంలో చాకలి కమ్యూనిటీ హాల్, మైనార్టీ స్మశాన వాటికకు ఐదు లక్షల చొప్పున మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పితాంబర్, సొసైటీ వైస్ చైర్మన్ బాబర్, డైరెక్టర్ విజయ్, సాకలి సంఘం నాయకులు లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబాలకు చేయూత



నిత్యావసర సరుకులు అందజేస్తున్న ట్రస్ట్ సభ్యులు

నవతెలంగాణ-ధర్పల్లి

మండలకేంద్రంలోని రెండు నిరుపేద కుటుంబాలకు బుధవారం ఫ్రెండ్స్ వేల్ఫేచారిటబుల్ ట్రస్ట్-మెట్‌పల్లి ఆధ్వర్యంలో ఒక్కొక్క కుటుంబానికి 25 కిలోల బియ్యం బస్తాతోపాటు నెలకు సరిపడే నిత్యావసర సరుకులను అందించారు. ఈసందర్భంగా ట్రస్ట్ సభ్యుడు ఘనపురం రవిరాజ్ మాట్లాడుతూ.. మండల కేంద్రంలో కమ్మరి రాజు అనే యువకునికి ఇటీవల పక్షవాతం రావడంతో కుటుంబ పోషణకు ఇబ్బందులకు గురిఅవుతున్న విషయాన్ని, అలాగే తోట సుబ్బన్న అనే నిరు పేద రైతు గత వారంరోజుల క్రితం పొలంవద్ద కరెంటు షాకుతో మృతి చెంది దిక్కు తోచని స్థితిలో ఉన్న వారి కుటుంబాల గురించి తెలుసుకున్నామని అన్నారు. వారి కుటుంబాలను తమ వంతుగా సహాయం చేశామన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆర్మూర్ పెద్ద బల్ రాజ్, సొసైటీ చైర్మెన్ చెలిమెల మల్లికార్జున్, వార్డు సభ్యులు బిఎన్ రెడ్డి, వీడీసీ సభ్యులు లాలాగౌడ్ శ్రీనివాస్, ట్రస్టు సభ్యులు చెలిమెల అజయ్, మచ్చ కృష్ణ, కోటగిరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నిషిత డిగ్రీ కళాశాలలో ప్లేస్మెంట్ డ్రైవ్

- 54 మంది విద్యార్థులు ఎంపిక
- అభినందించిన నిశిత కళాశాల యాజమాన్యం, టాస్క్ బృందం



ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో ఎంపికైన విద్యార్థులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని నిశిత డిగ్రీ కళాశాల (అటానమస్) నిజామాబాద్ వారి ఆధ్వర్యంలో టాస్క్ వారి సౌజన్యంతో ఏఐ ఆఫ్ క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్ నిర్వహించినట్లు కళాశాల కోఆర్డినేటర్ రాజు ప్రిన్సిపాల్ స్వప్న బుధవారం తెలిపారు. నిజామాబాద్ జిల్లాలోని అన్ని డిగ్రీ అండ్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్లేస్మెంట్ డ్రైవ్‌కు 700 మంది విద్యార్థిని విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకోగా వీరిలో 54 మంది విద్యార్థులు సెలెక్ట్ అయ్యారని నిషిత డిగ్రీ కళాశాల అటానమస్ ప్రిన్సిపాల్ స్వప్న తెలిపారు. ఈ డ్రైన్ ను నిర్వహించిన హెడ్ రిక్రూటర్ నరేంధర్ ఆగోమిత్, రాగసుధ, రోహన్, సంధ్యరాణి హెచ్‌ఆర్ డిపార్ట్మెంట్ టాస్క్ బృందం సాయిలక్ష్మణ్, శ్రీనాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిషిత కళాశాల చైర్మన్ నిఖిల్ కోఆర్డినేటర్ రాజు మాట్లాడుతూ.. నిజామాబాద్ జిల్లాలో తమ కళాశాలలో ఇప్పటివరకు ఎన్నో వివిధ రకాల కంపెనీల ద్వారా డ్రైవ్‌లను నిర్వహించామన్నారు. ప్రస్తుతం ఎంతోమంది మంచి పొజిషన్లో ఉన్నారని తెలిపారు. నిజామాబాద్ జిల్లాలో డిగ్రీ చదువుతున్న లేదా పూర్తి చేస్తున్న విద్యార్థులు ఇలాంటి డ్రైవ్‌లను ఉపయోగించుకొని తమ ప్రతిభను కనబరిచి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ నిఖిల్, కో- ఆర్డినేటర్ రాజు, డైరెక్టర్ డా. ఓం షేక్, ప్రిన్సిపాల్ డా. స్వప్న, నిశిత కాలేజి ప్లేస్మెంట్ ఆఫీసర్ సత్య నారాయణ, పాల్గొన్నారు. సెలెక్ట్ అయిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఉద్యమ అమరవీరులకు ఘన నివాళులు



నివాళ్లుఅర్పిస్తున్న నాయకులు

నవతెలంగాణ-బోధన్

ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ కోసం ఉద్యమంలో ప్రాణాలర్పించిన మాదిగ అమరవీరుల దినోత్సవాన్ని బుధవారం బోధన్ పట్టణంలో అరుంధతి సంఘ భవనంలో టీ-ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగ అమరుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నాయకులు విద్యాసాగర్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ పోరాటంలో అసలు బాసిన అమరవీరులు పొన్నాల సురేంద్ర మాదిగ , నడిమింటి దామోదర్ మాదిగ, ములుగు మహేష్ మాదిగ , గజరాంపల్లి ప్రభాకర్ మాదిగ, బాకీ యాదయ్య మాదిగ, సోనాపల్లి భారతి మాదిగల సేవలు మరువలేనివని అన్నారు. ఏబిసిడి వర్గీకరణ సాధించే వరకు పోరాటం కొనసాగిస్తామని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు డప్పుల చంద్రయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి వాగమారే నాగురావు, పట్టణ ఇంచార్జ్ గుంజరి నాగయ్య, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పెద్దింటి సురేష్, ప్రధాన కార్యదర్శి వీరాపురం పోశెట్టి, సీనియర్ నాయకులు చిన్నకోట్ల పోశెట్టి , మండల కార్యదర్శి వెంకట్ స్వామి, మండల ఉపాధ్యక్షులు సాయిలు, నాయకులు మహేందర్, కార్యదర్శి అద్దంకి రవి, ఉప్పలం సాయిలు, ప్రచార కార్యదర్శి ఉప్పలం పోశెట్టి, మహిళా నాయకురాలు గంగామణి , సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మల్లాపూర్ తాండాలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

నిజామాబాద్ రూరల్ మండలంలోని మల్కాపూర్ తండా గ్రామపంచాయతీ పరిధిలో ఎన్ఆర్ఈజీఎస్ నుంచి వచ్చిన నిధులతో సీసీ రోడ్డు పనులను ఎంపీపీ బానోత్ అనుష ప్రేమ్ నాయక్, సర్పంచ్ కేతావత్ హరిచంద్ భూమిపూజచేసి ప్రారంభించారు.ఉప సర్పంచ్ రామావత్ మోతి, గ్రామ సదర్ నాయక్ గంగారాం నాయక్, మండల ఎస్టీసెల్ అధ్యక్షులు బానోత్ గోపాల్ నాయక్, మండల ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి వసంతరావు నాయక్, బలి రామ్, గ్రామ యువ నాయకులు సూర్య ధరమ్ సింగ్ పాల్గొన్నారు.



రోడ్డుపనులు ప్రారంభించిన ఎంపీపి, సర్పంచ్

దోంచందలో కంటి వెలుగు ప్రారంభం



మాట్లాడుతున్న మెడికల్ ఆఫీసర్

నవతెలంగాణ-ఏర్గట్ల

మండలంలోని దోంచంద గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభమైనట్లు దోంచంద సర్పంచ్ గద్దె రాధ గంగారాం బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ ప్రసన్న ప్రియ మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహిస్తుందని కంటి సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరు పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ సోమిరెడ్డి శ్రీనివాస్,తాళ్ళరాంపూర్ పీఏసీఎస్ చైర్మన్ పెద్దకాపుల శ్రీనివాస్ రెడ్డి,వైద్యులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులను ఖండించండి

- సీపీఐ ఎంఎల్ ప్రజా పంథా

నవతెలంగాణ-ఆర్మూర్

సీఎం రాకసందర్భంగా పలువురు నాయకులను అరెస్టుచేయడాన్ని సీపీఐఎంఎల్ ప్రజాపంథా నాయకులు ఖండించారు. పట్టణ కేంద్రంలో కుమార్ నారాయణ భవన్ లో సిపిఐ ఎం ఎల్ ప్రజా పంద సబ్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం విలేకర్ల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా సబ్ డివిజన్ నాయకులు బి.దేవరం, పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు బి. కిషన్, పీడీఎస్‌యూ ఏరియా ప్రధాన కార్యదర్శి నిఖిల్ మాట్లాడుతూ తెలంగాణ వస్తే అక్రమ అరెస్టులు, అక్రమ కేసులు, నిర్బంధాలు ఉండవన్న కేసీఆర్ ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో జిల్లాల పర్యటనల సందర్భంగా అక్కడ ఉన్న ప్రతిపక్ష నాయకులను వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులను ముందస్తు అరెస్టు చేయడం సరికాదు అని వారన్నారు . కామారెడ్డి జిల్లా బీర్కూరు మండల పరిధిలోని తిమ్మాపూర్ వెంకటేశ్వర స్వామి దేవాలయం దర్శనానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రాక సందర్భంగా సీపీఐఎంఎల్ ప్రజాపంథా, అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం ప్రధాన కార్యదర్శి వి ప్రభాకర్, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి యస్. దుర్గాప్రసాద్‌ను ముందస్తు చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పీవైఎల్ మండల కార్యదర్శి శ్రీను, నాయకులు అఫ్జల్, పీడీఎస్‌యూ ఏరియా ఉపాధ్యక్షుడు నవీన్, నాయకులు వంశీ, సాయి, ఐఎఫ్‌టీయూ ఏరియా నాయకులు నజీర్ తదితరులు పాల్గొన్నారు..

ప్రయివేట్ స్కూల్ యాజమాన్యాలు ప్రభుత్వ గుర్తింపు తీసుకోవాలి

- జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గాప్రసాద్

నవతెలంగాణ-కంఠేశ్వర్

జిల్లాలోని అన్ని ప్రైవేట్ యాజమాన్యాలకు ప్రభుత్వ గుర్తింపులేని, గుర్తింపు పూర్తి అయిన పాఠశాలలు తక్షణమే గుర్తింపు తీసుకోవాలని, లేకుంటే చర్యలు తప్పవని, గుర్తింపు లేని కోచింగ్ సెంటర్లు కూడా తక్షణమే ప్రభుత్వ అనుమతి తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గాప్రసాద్ బుధవారం ప్రకటనలో తెలిపారు. తమ పిల్లలను అనుమతి లేని కోచింగ్ సెంటర్లకు అడ్మిషన్ తీసుకోవద్దని, ఒకవేళ తీసుకున్న ఎడల పూర్తి బాధ్యత తల్లిదండ్రులదని జిల్లా విద్యాశాఖ అధికారులకు ఎలాంటి సంబంధం లేదని పేర్కొన్నారు. ఒకవేళ తల్లిదండ్రులు అలాంటివి గుర్తిస్తే నేరుగా జిల్లా విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేయాలన్నారు.

కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- సర్పంచ్ అమానుల్లా షరీఫ్



మాట్లాడుతున్న సర్పంచ్

నవతెలంగాణ-ఎడపల్లి

రెండవ విడత కంటి వెలుగు పథకంలో ప్రజలు తమ కండ్లను పరీక్షించుకోవాలని కంటి చూపుతో ఇబ్బందులు పడుతున్న వారికి కంటి వైద్యులు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అద్దాల పంపిణీ చేయడం జరుగుతుందని సర్పంచ్ అమానుల్లా షరీఫ్ అన్నారు. మండలంలోని నెహ్రూ నగర్ గ్రామంలో కొనసాగుతున్న కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ అమానుల్ల షరీఫ్ సందర్శించారు. రోజుకు సుమారు 100 మందికి పైగా కంటి పరీక్షలను నిర్వహించడం హర్షనీయమన్నారు. కార్యక్రమంలో ఎడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇన్చార్జి వైద్యాధికారి రాజకుమార్, కంటి వైద్య నిపుణులు శ్రీకాంత్, ప్రశాంత్, సూపర్వైజర్ భారతి, ఏఎన్ఎం స్వప్న, అంగన్వాడి ఉపాధ్యాయులు హేమమాలిని, ఆశ వర్కర్ల ఎడ పల్లి మండల అధ్యక్షురాలు సోనీ పాల్గొన్నారు.

కంటి వెలుగు ప్రారంభం



కంటివెలుగును ప్రారంభిస్తున్న సర్పంచ్

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని వీరన్న గుట్ట తండా సర్పంచ్ జాదవ్ గణేష్ నాయక్ బుధవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా ఆయన జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత దేశంలో ఎక్కడలేని విధంగా నిరుపేదలకు అందత్వం తొలగించడానికి బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. వీరన్న గుట్ట తండాలో 500 జనాభా ఉండగా, 18 సంవత్సరాల పైబడిన వారు 200 మంది ఉన్నారని, వీరందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రమోదిత, కంటి వైద్య నిపుణులు ప్రవీణ్, ఇర్ఫాన్, ఆరోగ్య విస్తీర్ణ అధికారులు కరిపే రవీందర్, శ్రావణ్ కుమార్, రాణి, ఉప సర్పంచ్ వీరేందర్, ఆరోగ్య కార్యకర్తలు విజయ, రాణి, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

విశ్వ బ్రాహ్మణ విశ్వజ్ఞ కార్యవర్గం ఏర్పాటు

నవతెలంగాణ-భీంగల్

విశ్వ బ్రాహ్మణ విశ్వజ్ఞ సంఘం కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా సుంకం నర్సయ్య ఉపాధ్యక్షులుగా శ్రీపాద రాంకిషన్, కార్యదర్శిగా శ్రీరామ్ శ్రీధర్, సహాయ కార్యదర్శిగా డీ కొండ సుదర్శన్, కోశాధికారిగా కందకుర్తి భూమేశ్వర్ సలహాదారులుగా శ్రీపాద గోపి, నూనె అశోక్, అమర్వాజీ అరుణ్ కుమార్, శ్రీ రామోజీ భూమేష్, నూనె గోవర్ధన్ లను ఎన్నుకున్నారు.

ఆందోళనలో పాల్గొన్న అంగన్‌వాడీ టీచర్లు



ఆందోళన కార్యక్రమానికి తరలివెళ్లిన అంగన్‌వాడీ టీచర్లు

నవతెలంగాణ-ముప్కాల్

తమ తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మండలంలోని ఆయా గ్రామాల అంగన్ వాడి టీచర్లు బుధవారం ఆర్మూర్ ఆర్డీవో కార్యాలయంకు భారీ ఎత్తున బయల్దేరి వెళ్లారు. అనంతరం ఆర్డీవో కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మండలంలోని అంగన్‌వాడీ టీచర్లు వసంత, వాణి, మేఘన, జ్యోతి, వరలక్ష్మీ, పద్మ, అమినా బేగం తదితరులు పాల్గొన్నారు.

సర్వ సమాజ్ ప్రజా ఐక్య సమితి కోశాధికారి ప్రమాణస్వీకారం

నవతెలంగాణ-ఆర్మూర్

సర్వ సమాజ్ ప్రజా ఐక్య సమితి కోశాధికారిగా బీఆర్ఎస్ కౌన్సిలర్ లింగంపల్లి శివ ప్రమాణ స్వీకార కార్యక్రమం బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పూజ నరేందర్, 26 కులాల మాజీ అధ్యక్షులు సుంకరి రవి, తదితరులు పాల్గొన్నారు.

సౌత్ క్యాంపస్‌లో శాస్త్రవేత్త జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-భిక్కనూర్

డాక్టరేట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దక్షిణ ప్రాంగణంలో ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ పైడి ఎల్లారెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ పైడి ఎల్లారెడ్డి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు చేయూతనందించారని,ముఖ్యంగా సౌత్ క్యాంపస్‌కు మంచినీటి వసతిని, రసాయన శాస్త్ర పరిశోధన ల్యాబ్ ను అత్యాధుని కరించడంలో ఆయన కృషి మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ అసోసియేషన్ ప్రతినిధులు డాక్టర్ యాలాద్రి, డా.సంతోష్ గౌడ్, డా.రాహుల్ కుమార్, చందు, సరిత రమాదేవి,దిలీప్ పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

నవతెలంగాణ-తాడ్వాయి

తాడ్వాయి మండలం కృష్ణాజీవాడి రెవిన్యూ శివారులో బ్రహ్మజీవాడి గ్రామం దర్గా రోడ్డు వద్ద చెరుకు తోటలో ఒక మహిళ వ్యక్తి అనుమానస్పద స్థితిలో దాదాపు 2 నెలల క్రితం చనిపోయి ఉండి పూర్తిగా కుళ్లిన స్థితిలో లభ్యమైంది. ఎస్ఐ ఆంజనేయులు వివరాల ప్రకారం.. సుంకరి, కాశీరాం రైతు చేను, చెరుకు తోటను ఫ్యాక్టరీకి తరలించడానికి కూలీలు పనిచేసే వ్యక్తులుచెరుకు కొడుతుండగా మధ్య భాగం చెరుకు తోట ప్రాంతంలో ఒక మహిళా వ్యక్తి మృతి చెందినట్లు గమనించి పోలీసులకు ఫిర్యాదు చేశారు, అనంతరం తాడ్వాయి పోలీస్‌లు ఘటనా స్థలాన్ని పరిశీలించి చనిపోయిన వ్యక్తిని గుర్తించి వారి కుటుంబీకులకు సమాచారం అందజేశారు. ఎల్లారెడ్డి మండలం లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన రొంపల్లి సాయవ్వ(42)గా గుర్తించినట్లు తెలిపారు. డిసెంబర్ 24వ తేదీనా ఆచూకీ కనిపించలేదని ఫిర్యాదు చేసినట్లు కుటుంబీకులు తెలిపారు. అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టి వివరాలు వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు.

అంగన్‌వాడీలపై పాలకుల నిర్లక్ష్యం

- వారి సమస్యలు, డిమాండ్‌లు పట్టని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు
- సీఐటీయూ ఆధ్వర్యంలో కదం తొక్కిన అంగన్‌వాడీలు
- ఆర్డీవో, ప్రాజెక్టు కార్యాలయాల ఎదుట ధర్నా



నవతెలంగాణ-విలేకరులబృందం

అంగన్‌వాడీల సమస్యలు, డిమాండ్‌లపై పాలకులు తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని నాయకులు మండిపడ్డారు. నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేసినా పట్టించుకోవటం లేదని, అంగన్వాడీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి గ్రాట్యుటీ, పెన్షన్స్ సౌకర్యాన్ని కల్పించాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ ప్రభుత్వాలు వాటిని పట్టించుకోవటం లేదని విమర్శించారు. తమ సమస్యలు, డిమాండ్‌లు పరిష్కరించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు కదం తొక్కారు. తెలంగాణ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మూడు రోజుల సమ్మెలో భాగంగా ఉమ్మడి నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా బుధవారం ఆర్డీవో, తహసీల్ కార్యాలయాల ఎదుట ధర్నా చేపట్టి వినతిపత్రాలు అందజేశారు. నిజామాబాద్, బోధన్, ఆర్మూర్‌లో ఆర్డీవో కార్యాలయాల ఎదుట, భీంగల్, మద్నూర్‌లో ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయాల ఎదుట ఆందోళనలు చేపట్టారు.

కంఠేశ్వర్ : నిజామాబాద్ ఆర్డీవో కార్యాలయం ఎదుట నిజామాబాద్ అర్బన్, డిచ్‌పల్లి ప్రాజెక్టులకు చెందిన అంగన్‌వాడీలు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చి ధర్నా చేపట్టారు. ఉదయం 10 గంటలకే తరలివచ్చి బైటాయించి సీఐటీయూ జెండాలు చేతబూని తమ సమస్యలను పరిష్కరించాలని పెద్దఎత్తున నినాదాలు చేశారు. యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఏ రమేష్ బాబు, జిల్లా కార్యదర్శి పి స్వర్ణ మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ సమస్యల పరిష్కారం పట్ల తీవ్రమైన నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నాయని అందులో భాగంగానే నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేసిన పట్టించుకోవటం లేదని, అంగన్వాడీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి గ్రాట్యుటీ, పెన్షన్స్ సౌకర్యాన్ని కల్పించాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ ప్రభుత్వాలు వాటిని పట్టించుకోవటం లేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి వర్కర్లను టీచర్లుగా పేరు మార్చి వేతనాలు మాత్రం అరకొరగా ఇస్తున్నారని పక్క రాష్ట్రాలైన తమిళనాడు, పాండిచ్చేరి, కేరళ పశ్చిమబెంగాల్ ,రాజస్థాన్ తదిత రాష్ట్రాల్లో మనకన్నా ఎక్కువ వేతనాలు ఇస్తూ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ హెల్త్ కార్డులను పెన్షన్స్ సౌకర్యాన్ని, పండగ బోనస్ లను ఇస్తున్నారని తెలిపారు. ధనిక రాష్ట్రం అయినా తెలంగాణలో మాత్రం కేంద్రం గతంలో పెంచిన వేతనాలు కూడా అమలు జరపటం లేదని అందువల్ల వెంటనే కేంద్ర ప్రభుత్వం పెంచిన వేతనాలను చెల్లించడంతోపాటు ఎనిమిది సంవత్సరాల నుండి ఇవ్వవలసిన టిఏ, డిఏలను చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఈ లోపు కనీసం నెలకు 26 వేల వేతనం ఇవ్వాలని నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ టీచర్‌కు రూ.5,00,000, ఆయాలకు మూడు లక్షలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ను చెల్లించటం తో పాటు వేతనంలో సగం పెన్షన్ సదుపాయాన్ని కల్పించి 57 సంవత్సరాలు నిండిన వారినందరినీ రిటైర్మెంట్ చేయాలని కోరారు. ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించని యెడల ఆందోళనలు ఉధృతం చేస్తామని తెలిపారు. ధర్నా అనంతరం ఆర్డిఓ కి వినతిపత్రం అందజేశారు. ఈ ఆందోళన కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు వాణి, రాజ సులోచన, సూర్య కళ, శివరాజమ్మ, విజయ, లావణ్య, జ్యోతి, సరిత, సునీత తదితరులతోపాటు నవీపేట్, డిచ్పల్లి ధర్పల్లి నిజామాబాద్ అర్బన్ ల నుండి పెద్ద ఎత్తున అంగన్వాడీ టీచర్లు ఆయాలు కదిలి వచ్చారు.


నిజామాబాద్ ఆర్డీవో కార్యాలయం ఎదుట బైటాయించిన అంగన్‌వాడీలు.. మాట్లాడుతున్న రమేశ్‌బాబు

ఆర్మూర్ అంగన్‌వాడీల ర్యాలీ

ఆర్మూర్ : అంగన్‌వాడీల మూడు రోజుల సమ్మెలో భాగంగా పట్టణంలో బుధవారం భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయం ఎదుట బైటాయించారు. ఈ ధర్నా లో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పల్లపు వెంకటేష్ అంగన్వాడి యూనియన్ ఆర్మూర్ ప్రాజెక్టు అధ్యక్షులు పి చంద్రకళ మాట్లాడారు.

పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలి

బోధన్ : అంగన్వాడీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు శంకర్‌గౌడ్ డిమాండ్ చేశారు. అంగన్వాడీల సమ్మెలో భాగంగా బోధన్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలు ఆర్డీఓ కార్యాలయం ఎదుట సమ్మె చేపట్టారు. అనంతరం కార్యాలయాధికారికి వినతిపత్రం అందించారు. అనంతరం మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ కార్మికులతో వెట్టి చాకిరి చేయిస్తున్నాయని అన్నారు. పెట్టుబడిదారులకు లక్షలకోట్ల రూపాయలను మాఫీ చేస్తున్నాయని కానీ కార్మిక వర్గానికి కనీస వేతనాలు అమలు చేయడం లేదని అన్నారు. బడ్జెట్లో అధిక నిధులు కేటాయించాలని, ఐసిడిఎస్‌ను రక్షించాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని లేనిచో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీల ప్రాజెక్టు అధ్యక్షురాలు మంగాదేవి, కార్యదర్శి విక్టోరియా రాణి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఏశాల గంగాధర్, అంగన్వాడి నాయకులు అనీష్, పద్మ , లావణ్య ఎలిజబెత్ రాణి, మేరీ, సత్యగంగామణి, అనంతలక్ష్మి, శ్యామల , రాజేశ్వరి, వత్సల, ఆయాలు లావణ్య, స్రవంతి, సావిత్రి, వినోద, కవిత తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

మద్నూర్ : అంగన్‌వాడీల డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మద్నూర్ మండల కేంద్రంలోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. అనంతరం ప్రాజెక్టు సిడిపిఓ సునందకు వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ ప్రాజెక్టు అధ్యక్షురాలు చెంపబాయి ప్రధాన కార్యదర్శి అనూషబాయి మాట్లాడుతూ అంగన్వాడీలకు సంబంధించి న్యాయమైన 20 డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.


బోధన్‌లో ఆర్డీవో కార్యాలయం ఎదుట బైటాయించి నినాదాలు చేస్తున్న అంగన్‌వాడీలు, నాయకులు


మద్నూర్‌లో ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవోకు అంగన్‌వాడీల వినతి



ఆర్మూర్‌లో ధర్నా చేపట్టి నినాదాలు చేస్తున్న అంగన్‌వాడీలు, నాయకులు

హనుమాన్ ఆలయంలో చోరీ


ఆలయ శివారులో హుండీ పడేసిన దుండగులు

నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని దోస్పల్లి గ్రామంలోని హనుమాన్ ఆలయంలో గుర్తు తెలియని దుండగులు మంగళవారం చోరీకి పాల్పడినట్టు గ్రామస్తులు తెలిపారు. వారు తెలిపిన సమాచారం ప్రకారం మంగళ వారం నాడు రాత్రీ నిత్యం హరిపాట్ భజన చేసిన అనంతరం ఈ ఘటన చోటుచేసుకుంది. ఒక సంవత్సరం నుండి హుండి డబ్బులు జమ ఉన్నట్టు తెలిపారు. హుండీ చోరీ చేసి డబ్బులను ఎత్తుకెళ్లి హుండీని అక్కడే పడేసినట్టు తెలిపారు. ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టినట్టు పోలీసులు తెలిపారు.

విద్యార్థులకు అభినందన

నవతెలంగాణ-సదాశివనగర్

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల మర్కల్ (కామారెడ్డి)కి చెందిన విద్యార్థులు ఇటీవల తెలంగాణ విశ్వ విద్యాలయంలో మాథమాటిక్స్ విభాగం వారు నిర్వహించిన వర్క్ షాప్‌లో పాల్గొని, ఓరల్ పోస్టర్ ప్రెసెంటేషన్ చేసి బహుమతులు సాధించారు. కళాశాలకు చెందిన బి. మేఘన శ్రీ ప్రథమ స్థానంలో నిలిచి 3000 రూపాయల ప్రైజ్ మనీ ని, పి. రక్షిత తృతీయ స్థానం లో నిలిచి 1000 రూపాయల ప్రైజ్ మనీ గెలుచుకున్నారు. బుధవారం విద్యార్థులకు సరైన దిశా నిర్దేశం చేసిన మాథమాటిక్స్ అధ్యాపకులు కే. శ్రీలత, భార్గవిని బహుమతులు గెలుచుకున్న విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డా. వి. రాధిక, వైస్ ప్రిన్సిపాల్ పి. మాణిక్య రేఖ అధ్యాపక బృందం అభినందించారు.

వైద్య శిబిరం

నవతెలంగాణ-పిట్లం


వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

మండలంలోని పారడ్ పల్లి గ్రామంలో 7 హిల్స్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ (బాన్సువాడ) డాక్టర్ అవినాష్ పవర్ ఆధ్వర్యంలో బుధవారం వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో గుండెనొప్పి, ఫైల్స్, అస్తమా, దగ్గు, దమ్ము కడుపునొప్పి సంబంధించిన పరీక్షలు నిర్వహించి మందులు, గోళీలు ఉచితంగా అందజేశామన్నారు. గుండె సంబంధిత వ్యాధులు, ఫైల్స్ పరీక్షల నిమిత్తం బాన్సువాడ తమ ఆసుపత్రికి రెఫర్ చేసినట్టు తెలిపారు. శిబిరంలో సుమారు 160 మందికి పరీక్షలు నిర్వహించినట్టు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ బాలమణి భూమయ్య, సిబ్బంది హనుమంతు, జగదీష్, స్టాఫ్ నర్సు అనిత, ఫార్మసిస్ట్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ సభపై బీఆర్ఎస్ గుండాల దాడిని ఖండిస్తున్నాం

నవతెలంగాణ-రామారెడ్డి

కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన జోడోయాత్రలో భాగంగా మంగళవారం పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి భూపాలపల్లిలో ప్రసంగిస్తున్న సమయంలో బీఆర్ఎస్ గుండాలు దాడి చేయడాని తీవ్రంగా ఖండిస్తున్నామని జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తూ, రాజ్యమేలుతున్న దొరల పాలనకు స్వస్తి చెప్పే రోజులు దగ్గర పడ్డాయని, తెలంగాణ ఉద్యమ సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యంగా వ్యవహరిస్తూ, తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్షను దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ పార్టీ తెలంగాణను ఇచ్చింది. ఆరోజు మీలాగా ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తే, మీ ఆటలు సాగేవా, మీ దొంగ దీక్షలు జరిగి ఉండేవా, ప్రజాస్వామ్యంలో సభలు, సమావేశాలు, నిరసన దీక్షలు, ర్యాలీలు ప్రజలకు ఉన్న హక్కులని ప్రభుత్వానికి తెలియదా అని ప్రశ్నించారు. ప్రజల నుండి కాంగ్రెస్‌కు వస్తున్న ఆదరణను చూసి తట్టుకోలేక కెసిఆర్, రేవంత్ రెడ్డి సభ పైకి గుండాలను పంపి దాడి చేయడం సరియైన పద్ధతి కాదని, అయినా కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యబద్ధంగా కొట్లాడుతుందని తెలిపారు.

కామారెడ్డి జిల్లాలో కేసీఆర్ పర్యటన సందర్భంగా అక్రమంగా కాంగ్రెస్ నాయకులు కాసుల బాలరాజును ముందస్తు అరెస్టు చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని, ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీ అంటే భయం ఎందుకు, ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు.

ప్రత్యేక నిధులతో పల్లెల్లో పనులు

- పలు చోట్ల సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-రామారెడ్డి/సదాశివనగర్/భిక్కనూర్

పల్లెల్లో పనులు చేపట్టేందుకు ఎమ్మెల్యేలు ప్రత్యేక నిధులు మంజూరు చేస్తున్నట్టు ప్రజాప్రతినిధులు తెలిపారు. మండలంలోని ఉప్పల్వాయిలో బుధవారం సిసి రోడ్డు పనులను సర్పంచ్ కొత్తొల్ల గంగారం, మండల రైతు బంధు అధ్యక్షులు నారాయణరెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్థానిక ఎమ్మెల్యే జాజాల సురేందర్ సహకారంతో గ్రామంలో రూ, 25 లక్షల సిసి రోడ్డు పనులను యస్ డి ఎఫ్ నిధుల నుండి ప్రారంభించామని అన్నారు. కార్యక్రమంలో మండల బి ఆర్ ఎస్ అధ్యక్షులు రంగు రవీందర్ గౌడ్, ఉప సర్పంచ్ సరస్వతి, పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


రామారెడ్డి మండలం ఉప్పల్‌వాయిలో..

అడ్లూర్‌ఎల్లారెడ్డిలో..

సదాశివనగర్ : మండలంలోని అడ్లూరు ఎల్లారెడ్డి గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభించినట్లు బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొలిపల్లి మహేందర్ రెడ్డి తెలిపారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ సహకారంతో గ్రామాల అభివృద్ధి కోసం ఎన్ఆర్ఈజీఎస్ నిధులు 25 లక్షల రూపాయలతో గ్రామంలో సిసి రోడ్లు నిర్మాణపు పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పైడి జానకి, ఎంపీపీ గైని అనసూయ, జెడ్పిటిసి కమిలి నరసింహులు, ఎంపీటీసీ లు లక్ష్మి రాజలింగం, ఎడ్ల రేణుక నరసింహు లు, సొసైటీ చైర్మన్ మద్రి సదాశివరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వడ్ల రాజేందర్, రైతు సమితి ఏలేటి భూంరెడ్డి, నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.


సదాశివనగర్ మండలం అడ్లూర్‌ఎల్లారెడ్డిలో..


భిక్కనూర్ మండలం కంచర్లలో

భిక్కనూర్ : మండలంలోని కంచర్ల గ్రామంలో 15 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నూతనంగా గ్రామంలో నిర్మించనున్న సిసి రోడ్ల నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ మట్టె చంద్రకళ మాధవరెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు రమేష్, రైతు సమన్వయ సమితి గ్రామ అధ్యక్షుడు బాపురెడ్డి, మాజీ సర్పంచులు మహిపాల్ రెడ్డి, చంద్రం, మాజీ ఉపసర్పంచ్ మాధవరెడ్డి, వార్డు సభ్యులు వెంకయ్య నాయకులు బాపు రెడ్డి, నరేందర్, లక్ష్మారెడ్డి, రమేష్ గౌడ్,తిరుపతి, స్వామి రెడ్డి, శ్రీశైలం, గ్రామ పంచాయతీ కార్యదర్శి బాలరాజు పాల్గొన్నారు.

ఇంటిముందు నిలిపిన బైక్ చోరీ

నవతెలంగాణ-బిచ్కుంద

బిచ్కుంద మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా సమీపంలో గల నూతన కాలనీలో మాలేగాం గంగాధర్ కు చెందిన బైక్ చోరీకి గురైంది. ఇంటి ముందు నిలపగా.. మంగళవారం అర్ధరాత్రి వేళ దుండగుడు ఎత్తుకెళ్లాడు. దీంతో ఆయన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టినట్టు పోలీసులు తెలిపారు. కాగా కాలనీలో అమర్చిన సీసీ కెమెరాల పుటేజీలో చూడగా సుమారు 12 గంటల 30 నిమిషాల ప్రాంతంలో ఓ వ్యక్తి ద్విచక్ర వాహనం దొంగతనం చేసి తీసుకొని వెళుతున్న దృశ్యాలు రికార్డ్ అయినట్టు తెలిపారు. రాత్రి సమయంలో పోలీసులు పెట్రోలింగ్ ముమ్మరం చేసి దొంగతనాల నివారణకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

డాక్టర్ ప్రీతి మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలి

- ఐద్వా, సీఐటీయూ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నివాళి



ఐద్వా, సీఐటీయూ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నివాళి

నవతెలంగాణ-కంఠేశ్వర్

మెడికో డాక్టర్ ప్రీతి సీనియర్ వేధింపులు తట్టుకోలేక వరంగల్ ఎంజీఎంలో ఆత్మహత్యకు ప్రయత్నించి నిమ్స్‌లో చికిత్స తీసుకుంటూ మృతిచెందడం అత్యంత బాధాకరమని ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని, ప్రీతి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని, విద్యా సంస్థల్లో ర్యాగింగ్ నిరోధానికి పర్యవేక్షణ కమిటీలు, కౌన్సిలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని ఐద్వా, సిఐటియు ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం నగరంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తూ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి సబ్బని లత, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్, ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి మహేశ్ మాట్లాడారు. ఇటీవలికాలంలో ర్యాగింగ్, సీనియర్ల వేధింపులు, పని ఒత్తిడి తధితర కారణాల వల్ల విద్యార్థులు తీవ్ర మానసిక ఒత్తిడితో ఆత్మహత్యలు చేసుకుంటున్న ఘటనలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని తెలిపారు. నిన్న వరంగల్‌లోని ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థిని తోటి విద్యార్థులు ఆమె ఫోటోలు సోషల్‌మీడియాలో పోస్టు చేయడంతో తీవ్రమైన మానసిక ఒత్తిడికి లోనై ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆందోళన కలిగిస్తున్నది. ప్రతి విద్యాసంస్థల్లో ర్యాగింగ్ నిరోధక కమిటీలు వేయాలని 1997లో ర్యాగింగ్ నిరోధక చట్టం మరియు 2009లో సుప్రీంకోర్టు గైడ్‌లైన్స్ ఉన్నప్పటికీ ఈ కృషి జరగడం లేదు. 2022 సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రంలో 32 ర్యాగింగ్ కేసులు యూసీజీకి వచ్చినట్లు స్వయంగా కేంద్ర మానవ వనరుల శాఖనే పేర్కొన్నదంటే ర్యాగింగ్ ఎంత ప్రమాదకరంగా ఉన్నదో అర్థమవుతుంది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చట్టాలను మరియు షీ టీమ్స్ ని విద్యాసంస్థ ల లో ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వన్ని కొరారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర కమిటీ సభ్యురాలు దీపిక, గీతాంజలి, లక్ష్మీ, మనీషా,తదితరులు పాల్గొన్నారు.

వంటగ్యాస్ ధరలను నిరసిస్తూ నేడు బీఆర్ఎస్ ధర్నా

నవతెలంగాణ-డిచ్‌పల్లి

కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ సిలెండర్ ధరల పెంపును నిరసిస్తూ బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ పిలుపు మేరకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నేడు(గురువారం) ఆందోళనలు చేపట్టనున్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు రోడ్డెక్కనున్నారు. కాగా డిచ్ పల్లి మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం చౌక్ వద్ద ఉదయం 11 గంటలకు నిర్వహించే ఆందోళనకు పెద్దఎత్తున తరలిరావాలని రూరల్ ఎమ్మెల్యే,

చిన్నారుల సంరక్షణకు నిర్విరామ కృషి

అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శ్రీదేవి

నవతెలంగాణ-ఆర్మూర్

గర్భిణి స్త్రీలతో పాటు చిన్నారుల సంరక్షణకై అంగన్వాడి కేంద్రాలు నిర్విరామ కృషి చేస్తున్నట్టు సూపర్వైజర్ శ్రీదేవి తెలిపారు. పట్టణంలోని మామిడిపల్లి మూడో నెంబర్ అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు గుడ్ల పంపిణీ తో పాటు ఎదుగుదల తదితర అంశాలను బుధవారం పరిశీలించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సంగీత రవి గౌడ్,, అంగన్వాడి టీచర్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



ఛత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-ముప్కాల్



మండల కేంద్రంలో ఛత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటు చేయాలని కోరుతూ బుధవారం ముప్కాల్ యువజన సంఘం సభ్యులు స్థానిక గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు కంచు విజయ్ కి వినతిపత్రం సమర్పించారు. గ్రామాభివృద్ధి కమిటీ పూర్తి సహకారంతో ఛత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో యువజన సంఘం నాయకులు దాసరి నరేష్, పోల ఉదయ్, నవీన్, శ్రీకాంత్, ప్రశాంత్, శ్రీనివాస్, అజ్జు, నాని,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

అనాథవృద్ధుడికి అంత్యక్రియలు



అంత్యక్రియలు నిర్వహిస్తున్న గ్రామస్తులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని హసకొత్తూరు గ్రామంలో బుధవారం అనారోగ్యంతో మృతి చెందిన భూమయ్య(80) అనాథ వృద్ధుడికి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో అంత్యక్రియలు నిర్వహించారు. భూమయ్య 20 సంవత్సరాల నుండి గ్రామంలో కూలీ నాలి చేసుకుని జీవనం సాగించాడు.నాలుగైదు సంవత్సరాల నుండి గ్రామంలో బిక్షాటన చేసుకొని కూరగాయల మార్కెట్లో పడుకునేవాడు. నాలుగు రోజుల నుండి దగ్గు దమ్ము తో తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నాడు. బుధవారం మధ్యాహ్నం రెండున్నర గంటలకు మృతి చెందాడు. ఆయనకు ఎవరూ లేకపోవడంతో సర్పంచ్ ఏనుగు పద్మ రాజేశ్వర్ స్పందించి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో పాలక వర్గం సభ్యులందరూ కలిసి అంత్యక్రియలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్‌తోపాటు ఉపసర్పంచ్ రాజేశ్వర్, పంచాయతీ కార్యదర్శి రజనీకాంత్ రెడ్డి, వార్డు సభ్యులు కుందారం శ్రావణ్, సట్ట సరిత, నోముల సుమలత, రమేష్, కుందేటి శ్రీనివాస్, మెట్ పల్లి రాజన్న, సామ నవీన్, దశరథ్, పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కొప్పర్తి క్యాంప్‌లో రైతులకు అవగాహన

నవతెలంగాణ-బోధన్



రైతులకు అవగాహన కల్పిస్తున్న విద్యార్థులు

సాలూర మండలంలోని కొప్పర్తి క్యాంప్ గ్రామంలో బుధవారం సిరిసిల్ల జిల్లాలోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ కళాశాల విద్యార్థులు పీఆర్ఏ కార్యక్రమంలో భాగంగా రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ వనరులు, నేల రకాలు, సామాజిక పటం, జనాభా శాతం, పంట పొలాల చార్ట్, సమస్యల వృక్షం తదితర అంశాలపై రైతులకు క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వేణుగోపాల్ రావు, గ్రామ పెద్దలు మహేశ్వర్ రావు, ఉమామహేశ్వర్ రావు, కోటేశ్వర్ రావు, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ సురేష్, డాక్టర్ శ్వేత, వ్యవసాయ కళాశాల విద్యార్థులు పి. అజీజ్, షేక్.అసదుద్దీన్, ఎ.నందు ప్రకాష్, జి.శివసాయి, ఎ.ఉదయ్ కిరణ్ రెడ్డి, తదితర రైతులు పాల్గొన్నారు.

కామ్రేడ్ యాదగిరి కన్నుమూత

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ



సీపీఐ, ఏఐటీయూసీ సీనియర్ నాయకులు, ఫిట్టర్ యూనియన్ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్.యాదగిరి అకాల మరణం చెందారని సీపీఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ బుధవారం తెలిపారు. కామ్రేడ్ యాదగిరి రైస్ మిల్ లో పనిచేస్తున్న పిట్టర్లు ఎదుర్కొంటున్న సమస్యల పైన అనేక ఉద్యమాలు నిర్వహించారని అన్నారు. కామ్రేడ్ యాదగిరి మరణం పార్టీకి, కార్మిక సంఘానికి తీరని లోటని, ఆయన కుటుంబానికి సానుభూతి తెలిపారు.

నట్టల నివారణ మందులు వేయించుకోవాలి

నవతెలంగాణ-మాక్లూర్



మాట్లాడుతున్న జిల్లా వైద్యాధికారి

గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులను యజమానులు వేయించుకోవాలని జిల్లా పశు వైద్యులు జగన్నాథ్ చారి తెలిపారు. బుధవారం మండలంలోని ఓడ్యాట్ పల్లిలో నట్టల నివారణ పంపిణీ కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. మండలంలోని మదన్ పల్లి, ఓడ్యాట్ పల్లి గ్రామాల్లో నట్టల నివారణ మందుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రతి రైతు తమ జీవాలకు నట్టాల నివారణ మందులను వేయించాలని, పశువులకు రోగాలు రాకుండా ముందు జాగ్రత్తలు వహించాలని తెలిపారు. 8863 జీవాలకు ఉచిత మందులను పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో పశు వైద్యురాలు కిరణ్ దేశ్ పాండే, ఉమెమ సాహెర్ వాసు, సాహెరా వసు, గొర్రెల పెంపకం దారులు మహేష్, జనార్దన్, మల్లేష్, సిబ్బంది వి ఎల్ ఓ వినిత, జేవివో గంగజమున, విఏ అహ్మద్ భాషా, శ్రీనివాస్, సాజిద్, సిబ్బంది సుదీర్, దిలీప్, బేగ్, జైల్ సింగ్, పశువుల యజమానులు పాల్గొన్నారు.

వెజ్ అండ్ నాన్‌వెజ్ మార్కెట్ పరిశీలన

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని పెర్కిట్‌లో నిర్మింప తలపెట్టిన వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్‌కు సంబంధించి స్థలాన్ని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు బుధవారం పరిశీలించారు. ఆర్డీవో శ్రీనివాసులు, తహసీల్దార్ వేణుగోపాల్ గౌడ్ తదితరులతో మార్కెట్ నిర్మాణ విషయమై చర్చించడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చిత్రా మిశ్రా, మున్సిపల్ కమిషనర్ మనోహర్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కల్లు తాగించి.. కడతేర్చారు

● విజయనగరం శివారులో అస్థిపంజరం లభ్యం

నవతెలంగాణ-నందిపేట్

కల్లుతాగించి ఓ యువకున్ని ప్రాణస్నేహితులే కడతేర్చిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. పోలీసుల వివరాల ప్రకారం... మండలంలోని ఆంధ్రనగర్ వేంకటేశ్వర కాలనీకి చెందిన సౌతురి కార్తీక్ (21) అదే గ్రామానికి చెందిన రాజు అనే వ్యక్తి తన ప్రియురాలిని కార్తీక్ ప్రేమిస్తున్నాడనే అనుమానంతో తన తమ్ముడు బొజ్జ హరీష్ సహకారంతో పథకం ప్రకారం నందిపేట్ శివారులోని ఎల్లమ్మ దేవాలయం దగ్గర కార్తీక్‌కు కల్లు బాగా తాగించారని తెలిపారు. విజయనగరం గుట్ట వద్దకు తీసుకెళ్లి కట్టెలతో తలపైన విచక్షణా రహితంగా కొట్టి చంపేశారని తెలిపారు. మృత దేహాన్ని ఎవరికి కనబడకుండా విజయనగరం గుట్టలో రాళ్ళ మధ్యలో పడేశారన్నారు. ఈ విషయాన్ని ఎవరికీ తెలియకుండా నిందితులు రాజు, హరీష్ జాగ్రత్త పడ్డారని తెలిపారు. వారి ఫ్రెండ్స్ ద్వారా కార్తీక్ తల్లి వెంకటరమణకి మంగళవారం తెలియడంతో బుధవారం మృతుని తల్లి పిర్యాదు చేసిందన్నారు. ఈమేరకు కేసు నమోదు చేసుకుని మృతుని అ స్థి ప ం జ ర ం విజయనగరం గుట్టలో గుర్తించామని తెలిపారు. జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో ఫోరెన్సిక్ అధికారి నాగమోహన్ సమక్షంలో పోస్టుమార్టం నిర్వహించినట్లు పోలీసులు పేర్కొన్నారు. ఈ సాక్షదారాలతో తదుపరి విచారణ జరుగుతోందని నిందితులను త్వరలోనే పట్టుకుంటామని తెలిపారు.



మృతుడు కార్తీక్



అస్థిపంజరాన్ని పరిశీలిస్తున్న వైద్యులు

పీఆర్సీని ప్రకటించాలి

విద్యుత్ జేఏసీ

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ



నిరసనలో పాల్గొన్న విద్యుత్ ఉద్యోగులు

యజమాన్యం పిఆర్సీని ప్రకటించాలని విద్యుత్ ఉద్యోగుల సంఘం జేఏసీ చైర్మన్ రఘునందన్ అన్నారు. తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ జేఏసీ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 4 వరకు మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఇందులో భాగంగా బుధవారం పవర్ హౌస్ లో నిరసన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా విద్యుత్ ఉద్యోగుల సంఘం జేఏసీ చైర్మన్ రఘునందన్ మాట్లాడుతూ ఇప్పటికే చాలా కాలయాపన జరిగిందని ఇప్పటికైనా యజమాన్యం పిఆర్సి నీ ప్రకటించాలని, ఈపీఎఫ్ నుండి జీపీఎఫ్ చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ ఉద్యోగులు, ఇంజనీర్లు, కార్మికులు ప్రతినిత్యం 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నామని, మా విద్యుత్ సంస్థల పిఆర్సి ఇప్పటికే సంవత్సరం గడిచిపోయిందని ఇక సహించేదిలేదని తెలిపారు. కార్యక్రమంలో కన్వీనర్ రెంజర్ల బాలరాజ్ కుమార్, కో చైర్మన్ గంగాధర్, ఎస్ఈ ఆపరేషన్ ఆర్.రవీందర్, జేఏసీ నాయకులు శ్రీనివాస్, కశినాథ్, గంగారం నాయక్, సురేశ్ కుమార్, నాంపల్లి, రాజేందర్, రమణ, శ్రీనివాస్, రాజేందర్, వేణు గోపాల్, నిజాముద్దీన్, మూర్తి, ఉమరాని దాదాపు 300 మంది ఉద్యోగులు పాల్గొన్నారు.

ఒక మంచి ఆలోచన వ్యక్తిత్వాన్ని కాపాడుతుంది

నవతెలంగాణ-కోటగిరి

ఒక మంచి ఆలోచన వ్యక్తిత్వాన్ని కాపాడుతుందని స్వామి బోధమయానంద అన్నారు. రామకృష్ణ మఠం హైదరాబాద్ అధ్యక్షులు స్వామి బోధమయానందాజీ కోటగిరి రామకృష్ణ సేవా సమితి వచ్చారు. వివేకానంద పాఠశాల విద్యార్థులు, గ్రామస్తులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం రామకృష్ణ సేవాసమితిలోని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం పాఠశాల విద్యార్థులు నృత్యాలతో అలరించారు. తెలంగాణ భావ ప్రచార పరిషత్ రామకృష్ణ మఠం అధ్యక్షులు సూర్య ప్రకాష్ మాట్లాడుతూ రామకృష్ణ మిషన్ నిర్వహిస్తున్న కార్యక్రమాల గురించి తెలిపారు. ప్రతి ఒక్కరిలో అనంతమైన శక్తి ఉంటుందని, ఎవరు తక్కువ కాదని స్వామి వివేకానంద భావాలతో ముందుకు వెళ్లాలని ప్రతి ఒక్కరూ మానవసేవ అలవర్చుకోవాలని, విద్యార్థులు ఎటువంటి ఆలోచనలు లేకుండా ఏకాగ్రతతో చదివినట్లయితే ఉత్తమ ఫలితాలు సాధిస్తారని సెల్ ఫోన్ ఎంత తక్కువ వాడితే అంత మంచిదని, పుస్తకాల చదవడం అలవర్చుకోవాలని, మంచి ఆలోచన మనల్ని మంచి ఆలోచన పదిమందికి సహాయపడే విధంగా తీసుకువెళుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రఘురాజ్, మండల విద్యాధికారి నాగనాథ్, సర్పంచ్ పత్తి లక్ష్మణ్, కోటగిరి విండో అధ్యక్షులు కూచి సిద్దు, రామకృష్ణ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగులకు వైద్య శిబిరం

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

యశోద హాస్పిటల్ హైటెక్ సిటీ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో నిజామాబాద్ టీఎస్ ఎన్పీడీసీఎల్ పవర్ హౌస్ కాంపౌండ్‌లో విద్యుత్ ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు ఉచిత వైద్య శిబిరాన్ని సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజనీర్ రవీందర్ ప్రారంభించారు. విద్యుత్ ఉద్యోగులకు వివిధ విభాగాల డాక్టర్లు వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో ఎముకల, గుండె వైద్య నిపుణులు పాల్గొని విద్యుత్ ఉద్యోగుల ఆరోగ్య సమస్యలను పరిక్షించి ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఇందులో ఎముకల డాక్టర్ సోమేశ్ మంజునాథ్, కార్డియాలజీ డాక్టర్ శ్రీకాంత్, హాస్పిటల్ మేనెజర్ రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ గుండె, ఎముకల వ్యాధులకు సంబంధించి ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో విద్యుత్ సంఘాల నాయకులు బి.రఘునందన్, గంగాధర్, శివాజీ గణేష్, సురేష్, రాజేందర్, గంగారాం నాయక్, తదితరులు పాల్గొన్నారు.

పరిశోధనశాలకు నిధులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి



శాస్త్ర సాంకేతిక రంగాలలోని పరిశోధన ఫలితాలను టీయూ విద్యార్థులు అందిపుచ్చుకోవడం కోసం "యునైటెడ్ వే హైదరాబాద్" వారి సహకారంతో టీయూ బయోటెక్నాలజీ విభాగంలో బయో ఇన్ఫర్మాటిక్స్ ఆధునిక పరిశోధన శాలను నిర్మిస్తున్నట్లు తెలంగాణ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డాక్టర్ డి. రవిందర్ గుప్త తెలిపారు. బుధవారం తన చాంబర్లో వైస్ ఛాన్సలర్ మాట్లాడుతూ బయోఇన్ఫర్మాటిక్స్ పరిశోధన శాల నిర్మాణానికి టీయూ యునైటెడ్ వే హైదరాబాద్ వారితో ఎమ్ఓయూ ఒప్పందం కుదుర్చుకున్నారన్నారు. పరిశోధనశాలకు రూ. 45,26,763 నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ నిధులతో పరిశోధనశాల నిర్మాణం, 80 డెస్క్ టాప్ కంప్యూటర్లు, 5 ల్యాప్‌టాప్‌లు, హెచ్‌ఈపి సర్వర్, ఇంటర్నెట్ రూటర్, ఎస్, సోలార్ సిస్టం, ఫర్నిచర్ కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ బి. విద్యావర్ధిని, అధ్యాపకులు డాక్టర్ జెవేరియా ఉజ్మ, డాక్టర్. కిరణ్మయి, డాక్టర్. ఏ మహేందర్, ప్రసన్న శీల, తదితరులు పాల్గొన్నారు.

జెంటిల్ కిడ్స్ పాఠశాలలో సైన్సు దినోత్సవం

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని జెంటిల్ కిడ్స్ పాఠశాలలో బుధవారం జాతీయ సైన్సు దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శనలు, వారు తయారుచేసిన నమూనాలను చిన్నారుల తల్లిదండ్రులు తిలకించారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం గుజరాతి గంగా ప్రకాష్, ప్రిన్సిపాల్ లత మమత, సైన్సు ఉపాధ్యాయులు హారిక, హర్షిని శ్రీలేఖ శైలజ చందన తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ గా ప్రసాద్ చౌహన్

నవతెలంగాణ-ఆర్మూర్



కమిషనర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న మున్సిపల్ సిబ్బంది

పట్టణ మున్సిపల్ కమిషనర్‌గా ప్రసాద్ చౌహన్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు సచివాలయంలో పంచాయతీరాజ్ విభాగంలో విధులు నిర్వహించిన చౌహన్ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలయ్యేటట్లు చూస్తానని, పారిశుద్ధంపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు. విధి నిర్వహణలో ఉదాసీనంగా వ్యవహరించే వారి పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సందర్భంగా నూతన కమిషనర్ చౌహాన్‌ను మున్సిపల్ సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

ప్రీతి ఆత్మహత్యకు కారకున్ని కఠినంగా శిక్షించాలి

● చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

● పోలీసులకు ఫిర్యాదు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి/ధర్పల్లి

మెడికో ధరావత్ ప్రీతి ఆత్మహత్య కారకుడైన సైఫ్‌ను కఠినంగా శిక్షించాలని కోరుతూ.. మండలంలోని హసకొత్తూర్ గ్రామానికి చెందిన బంజారా సంఘం సభ్యులు బుధవారం పంచాయతీ కార్యదర్శి రజనీకాంత్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ప్రీతి ఆత్మహత్య చేసుకునేలా సైఫ్ వేధించాడని, ఆయన్ను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. గ్రామ వినతి పత్రాన్ని కలెక్టర్‌కు చేరేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మళ్లీ ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సైఫ్ కు విధించే శిక్ష భవిష్యత్తులో తప్పు చేయాలనుకునే వారికి గుణపాఠంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో బంజారా సంఘం సభ్యులు ధర్మసోత్ మోహన్ నాయక్, మాలవత్ పవన్, ధర్మసోత్ గంగాధర్, కెలవత్ మహిపాల్, మాలవత్ కృష్ణ, భూక్యా ఉదయ్, సీనిర్ అసిస్టెంట్ గంగాధర్, రేషమైన మురళి, రమణ, తదితరులు పాల్గొన్నారు.

ధర్పల్లి :కాకతీయ విశ్వవిద్యాలయంలో చదువుతున్న మెడికో పీజీ విద్యార్థిని దారావత్ ప్రీతి మృతికి కారణమైన సైఫ్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బుధవారం మండల బంజార సంఘం ఆధ్వర్యంలో ధర్పల్లి సిఐ సైదాకు ఫిర్యాదు చేశారు. ఈసందర్బంగా ఎంపీటీసీ గుగులోత్ స్వామి మాట్లాడుతూ మృతురాలికి మానసికంగా హింసించి మృతి చెందడానికి కారణమైన సైఫ్‌కుఉరి శిక్ష విధించి,ప్రీతి కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మరెక్కడైనా ఈలాంటి సంఘటనలు పునరావృత కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నరేందర్, శర్మన్, మోహన్ నాయక్, దారావత్ గోపాల్ నాయక్, శంకర్ నాయక్, మోహన్, రమేష్, సురేందర్, సంతోష్ నాయక్,నర్సింగ్ నాయక్, సురేష్ నాయక్, గంగారాం నాయక్, రాందాస్ నాయక్, తదితరులు పాల్గొన్నారు,



ధర్పల్లి: వినతిపత్రం అందజేస్తున్న నాయకులు



కమ్మర్‌పల్లి : వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

హ్యాండ్ బుక్ ఆన్ బిగ్ డేటా అండ్ మిషన్ లెర్నింగ్ పుస్తకం ఆవిష్కరణ



బుక్‌ను ఆవిష్కరిస్తున్న వీసీ

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీలో ఔట్సోర్సింగ్ సిబ్బందిలో ప్రోగ్రామర్ కం సిస్టం అడ్మినిస్ట్రేటర్ గా పనిచేస్తున్న డాక్టర్ మహి నవీన్ కుమార్ " హ్యాండ్ బుక్ ఆన్ బిగ్ డేటా అండ్ మిషన్ లెర్నింగ్" అనే అంశంపై రాసిన పుస్తకాన్ని యూనివర్సిటి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డాక్టర్ రవీందర్ ఆవిష్కరించారు. ఈ పుస్తకం అమెజాన్, ఫ్లిప్కార్ట్ ,గూగుల్ ప్లే, అమెజాన్ క్యాండిల్ అనే ఆన్లైన్ సామాజిక మాధ్యమంలో లభిస్తుందని తెలిపారు. డాక్టర్ నవీన్ కుమార్ ను వైస్ ఛాన్సలర్ రవీందర్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ విద్యావర్ధిని, కంప్యూటర్ ఫ్యాకల్టీ డాక్టర్. అతిక్, ఇతర అధ్యాపకులు, అధ్యాపకేతరులు, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది అభినందించారు.

నగరంలో దోమల బెడద నివారించాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ నిజామాబాద్ సిటీ

దోమల నుండి నగర ప్రజలకు విముక్తి కల్పించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ అన్నారు. నగరంలో దోమల బెడద తగ్గించాలని నిజామాబాద్ మున్సిపల్ నగరపాలక సంస్థ మేనేజర్ జనార్ధన్‌ను బుధవారం సీపీఐ జిల్లా నాయకులు కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ మాట్లాడుతూ నిజామాబాద్ మున్సిపల్ నగరపాలక సంస్థ పరిధిలో దోమల బెడద ఎక్కువగా ఉన్నందున నగరంలో నివసించే వారికి మలేరియా, టైఫాయిడ్, చికెన్ గున్యా, డెంగ్యూ వంటి వివిధ రకాల వ్యాధులకు గురవుతున్నారని వెంటనే మున్సిపల్ అధికారులు చొరవ చూపి నగరంలోని వీధులలో దోమల నివారణకు ఫాగింగ్ చేసి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ దక్షిణ మండల కార్యదర్శి పి.రంజిత్ కుమార్, ఉత్తర మండల కార్యదర్శి పి.ముత్యాలు, నాయకులు రాధా కుమార్ పాల్గొన్నారు.

కొడిచర్లలో స్వచ్ఛ భారత్ మిషన్ శిక్షణా కార్యక్రమం




సమావేశంలో మాట్లాడుతున్న అధికారి

నవతెలంగాణ-మెండోరా

స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ పేస్-2 కార్యక్రమంలో భాగంగా మండలంలోని కొడిచర్ల గ్రామంలో సర్పంచ్ వరిగడ్డి వనిత రవి అధ్యక్షతన శిక్షణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. దోమల నివారణకు అన్ని గ్రామాల్లో ఫాగిం గ్ మిషన్ ద్వారా మందులను పిచికారి చేయాలని సూచించారు. తడి చెత్త , పొడి చెత్తలపైప్రజలకు అవగాహన కల్పించి ప్రతీ ఇంటిలో మరుగుదొడ్లు ఉండేలా చూడాలని కోరుతూ ఇంకుడు గుంతల నిర్మాణ పనులు ఎలా ఉండాలో ప్రయోగాత్మకంగా వివరించారు. అనంతరం టీమ్‌ల వారిగా గ్రూపులు గ్రూపులుగా గ్రామంలో ఇంటింటికి తిరిగి సర్వే నిర్వహించి మరుగుదొడ్ల ఇతర వివరాలు సేకరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి పడాల సరస్వతి రవీందర్ గౌడ్, ఉప సర్పంచ్ ఇట్టేడి గంగారెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాస్, ఎంపీఓ సాయిలు, ఐకేపి ఎపిఎం విక్రం రెడ్డి , ఏపీఓ పూర్ణచంద్, కార్యదర్శులు , టీఏలు , ఫీల్డ్ అసిస్టెంట్లు , ఐకెపి సిబ్బంది, ఈజీఎస్ సిబ్బంది, మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సాయన్న దశదినకర్మ



హాజరైన గ్రామస్తులు, బంధువులు

నవతెలంగాణ-మాక్లూర్

మండలంలోని వల్లభాపూర్ గ్రామంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే గైని సాయన్న దశదినకర్మను గ్రామస్తులు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, ఆయన బంధువులు సంతాపం తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

జ్యూట్‌బ్యాగులు పంపిణీ

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని ఆర్టెడీ బజార్లో బుధవారం 300 జూట్ బ్యాగులను చేసి పెట్టు శ్రీమాన్ ఫౌండేషన్ అధ్యక్షుడు కొత్తూరు అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు.సమాజ సేవకుడైన కొట్టూర్ అశోక్ (శ్రీమాన్స్) పర్యావరణ కాలుష్యనియంత్రణలో భాగంగా 30 సంవత్సరాలకు పైగా తన సొంత ఖర్చులతో ప్రజల అవగాహన కోసం జూట్ బ్యాగులను హైదరాబాద్, తదితర ప్రాంతాలలో అందజేస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు.